ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 17-09-2024 మధ్యాహ్నం 1-10 గంటలు

ముఖ్యాంశాలు

1. యువత, మహిళా స్వావలంబనకు రైతు బలహీన వర్గాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు ప్రజా పాలనా దినోత్సవం నిర్వహిస్తున్నారు.
2. హైదరాబాద్ విమోచన దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది.
3. రాష్ట్రంలో 2 వేల 35 నాటికి 40వేల మెగావాట్ల గ్రీన్ పవర్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.
4. హైదరాబాద్ లో గణేష్ నిమజ్జనం ప్రశాంతగా కొనసాగుతోంది.

**REVANTH REDDY PRAJA PALANA**

యువత.... మహిళా స్వావలంబనకు , రైతు , బలహీన వర్గాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక సాంస్కృతిక పునరుజ్జీవనంతో పాటు పర్యావరణ పునరుజ్జీవనం కూడా జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈరోజు తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా పోలీస్ దళాల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. తమ ప్రభుత్వం 6 నెలల వ్యవధిలోనే రైతురుణ మాఫీ ద్వారా సుమారు 18 వేల కోట్ల రూపాయలను... 22 లక్షల మంది రైతుల ఖాతాలో వేసి చరిత్ర సృష్టించిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ద్వారా 87 కోట్ల మంది ప్రయాణి కులు లబ్ది పొందారని రేవంత్ రెడ్డి చెప్పారు. యువతకు శిక్షణతో పాటు ఉపాధి , ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభించడంతో పాటు

3 నెలల్లో 30 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు తమ ప్రభుత్వం అందించిందని ముఖ్యమంత్రి తెలిపారు. అంతకు ముందు ఆయన గన్ పార్క్ వద్ద తెలంగాణ అమర వీరులకు నివాళులర్పించారు.

MSM/DD

ADD PRAJAPALANA DINOTSAVAM

రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు ప్రజాపాలన దినోత్సవం నిర్వహిస్తున్నారు . శాసనసభ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లు మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు.

ఖమ్మం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి జాతీయ పతాకాన్ని ఎగురవేసి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వర రావు అమరవీరులకు నివాళి అర్పించారు. జాతీయ పతాక ఆవిష్కరణ చేసి వ్యవసాయ ప్రదర్శనను పరిశీలించారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజాపాలన దినోత్సవం లో కలెక్టర్ జితేష్ వి పాటిల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మణుగూరు మండలంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. అశ్వరావుపేటలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జాతీయ జెండాను ఎగురవేశారు.

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహి స్తూ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లొ ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీస్ ల గౌరవ వందనం స్వీకరించారు.

వరంగల్ లోని ఖిల్లా వరంగల్ లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అమర వీరులకు నివాళు లర్పించారు. అనంతరం వరంగల్ కలెక్టరేట్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైద్య ,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు ఆయన కార్యాలయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి , అమరవీరుల స్థూపానికి పూల గుచ్చాలను సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం, జిల్లా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ , ప్రైవేటు కార్యాలయాలు జాతీయ జండా ఎగురవేశారు. జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో రోడ్లు భావణాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జండా ఆవిష్కరించారు.

గ్రేటర్ హైదరాబాద్ నగర పాలక సంస్ద ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆమ్రపాలి కాట తో కలిసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి , వందన సమర్పణ చేశారు.

నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ లో జరిగిన ప్రజాపాలన దినోత్సవంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఛైర్మన్ జి.చిన్నారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులకు అందేలా జిల్లా అభివృద్ధికి పునరంకితమై ఉద్యోగులు పనిచేయాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కదిరన్ పళని అన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్బంగా కలెక్టరేట్ ఆవరణలో అదనపు కలెక్టర్ .....రెవెన్యూ కలెక్టర్ వెంకటాచారి తో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

జనగామ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆలేరు ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు.

నిర్మల్ జిల్లాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి హాజరై , జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ గోవింద్ , జిల్లా పరిషత్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లాలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జగిత్యాల కలెక్టర్ క్యాంప్ ఆఫీస్, జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ బి సత్య ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జాతీయ పతాకావిష్కరణ చేసి వందనం సమర్పించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం లో జిల్లా ఎస్పీ అశోక్ జాతీయపతాకావిష్కరణ చేసి వందనం సమర్పించారు.
రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల లో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ , కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ,ఎస్పీ అఖిల్ మహాజన్ ,తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆది శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి , పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.
ఆసిఫాబాద్ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
మహబూబాబాద్ లోని కలెక్టరేట్ లో ప్రభుత్వ విప్ డాక్టర్ రామ చంద్రు నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి... పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ , ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ , ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ , జిల్లా అధికారులు, పుర ప్రముఖులు , విద్యార్థులు పాల్గొన్నారు.

PTC/KMM/భద్రాద్రి కొత్తగూడెం/వరంగల్/KRMNR/సంగారెడ్డి/NLG/HYD/NGRKNL/JNG / నిర్మల్/ఆసిఫాబాద్/మహబూబాబాద్

HYD VIMOCHANA DINOTSAVM KISHAN REDDY

హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని కేంద్ర సాంస్కృతిక శాఖ సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో వైభవంగా నిర్వహించింది. కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి G కిషన్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. కేంద్రీయ రిజర్వ్ పోలీసు దళాల గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ........ ఏళ్ళ తరబడి పాలకులు

ఇక్కడి చరిత్రను మరుగున పరిచారనీ అన్నారు. రానున్న కాలంలో కూడా కేంద్రం ఏటా ఈ రోజున హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని జరుపుతుందని ఆయన చెప్పారు. ప్రపంచ చరిత్రలో లోనే హైదరాబాద్ రాజ్య ప్రజలు స్వచ్ఛందంగా చేసిన తిరుగుబాటు అపురూపమని కిషన్ రెడ్డి అన్నారు. చరిత్రను తప్పుదోవపట్టించి , సంతుష్టీకరణ రాజకీయాలు చేసారనీ చెబుతూ, సంసంపన్న, వీరోచిత చరిత్ర ఇక్కడి ప్రజల సొంతమని అన్నారు. ఈ ఘన చరిత్ర భావితరాలకు తెలయాలని, దానికి సరైన గుర్తింపు ఉండాలని పేర్కొన్నారు. మరుగున పడ్డ చరిత్రను వెలికి తీయాలని యువతకు విజ్ఞప్తి చేసారు దేశానికి స్వాతంత్ర్య దినోత్సం ఎంతో తెలంగాణ కు విమోచన దినోత్సవం అంతేనని మంత్రి చెప్పారు.

అంతకు ముందు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ , గత ప్రభుత్వాలు చరిత్రను మరుగున పరచటం వల్లే , ఇంతకాలం తెలంగాణా స్వాతంత్ర్య దినోత్సవం జరుపు కోలేక పోయినట్లు చెప్పారు. పోరాడి తెచ్చుకున్న స్వాతంత్ర్య ఫలాలు నేటికన్నా అందాలని అన్నారు. మూడేళ్ళుగా విమోచన దినోత్సవం జరుపుతున్నందుకు కేంద్రానికి కృతజ్ఞతలు చెప్పారు. రాజకీయాలు పక్కన పెట్టి అందరూ కలసి కట్టుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనీ, స్వాతంత్ర్య ఫలాలను ప్రజలందరికే చేరేలా కృషిజరగాలని పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యులు Dr K లక్ష్మణ్, పలువురు లోక సభ సభ్యులు , శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

------- MSL

BHATTI ON GREEN POWER

రాష్ట్రంలో 2 వేల 35నాటికి 40వేల మెగావాట్ల గ్రీన్ పవర్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో నిర్వహించిన నాలుగో ప్రపంచ గ్రీన్ ఎనర్జీ పెట్టుబడిదారుల సమ్మేళనానికి భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రతినిధిగా నిన్న హాజరయ్యారు. రాష్ట్రంలో గ్రీన్ పవర్ ఉత్పత్తికి ప్రత్యేక పాలసీని రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గ్రీన్ పవర్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలు , ప్రభుత్వ విధానాలను ఆ సదస్సులో ఉప ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో 15

వందల నుంచి 3 వేల మోగావాట్ల హైడ్రోజన్ , జియోథర్మల్, 250 మెగావాట్ల మినీ హైడల్ విద్యుదుత్పత్తికి అవకాశముందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పలు సంస్థల ప్రతినిధులను భట్టి విక్రమార్క కోరారు.

DESK

ADD KTR ON SEPT 17

జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్ లో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు జాతీయ జెండా ఎగురవేసి జాతీయ సమైక్యత దినోత్సవ సందర్భంగా తెలంగాణలోని ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. చరిత్ర తెలియని కొంతమంది సెప్టెంబర్ 17 ను రాజకీయాల కోసం వక్రీకరించారని ఆయన అన్నారు. తెలంగాణ లో గంగా జమున తెహజీబ్ ఉండాలనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు గత పదేళ్లలో శాంతి భద్రతలను కాపాడారని ఆయన అన్నారు.

NE/SDP

**VANDE BHARAT**

తెలంగాణ రాష్ట్రానికి ఇటీవలి కాలంలో రైల్వే మౌలిక సదుపాయాలు గణనీయంగా పెరిగాయని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న సాయంత్రం జెండా ఊపి ప్రారంభించిన నాగపూర్-సికింద్రాబాద్ వందే భారత్ రైలు కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్ స్టేషన్లో స్వాగతం పలికారు. నిన్న అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో గవర్నర్ మాట్లాడుతూ , మహారాష్ట్ర - తెలంగాణను కలిపే మొదటి వందే భారత్ రైలు ప్రారంభం , రైల్వే మౌలిక సదుపాయాల కల్పనలో కీలక ఘట్టమని పేర్కొన్నారు. ప్రయాణీకులకు వేగంగా , సౌకర్యవంతమైన సేవలందించే ఈ వందే భారత్ రైలు రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణ సదుపాయలను మెరుగు పరుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ... డిల్లీ తర్వాత ఎక్కువ వందే భారత్ రైళ్లు తెలంగాణాకే మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికే

సికింద్రాబాద్ నుంచి విశాఖపట్టణానికి రెండు , తిరుపతి, బెంగళూరుకు ఒక్కో వందేభారత్ రైలు నడుస్తుండగా, నాగ పూర్ కు ప్రారంభం అయిన వందే భారత్ అయిదవదని వివరించారు.

------MSL

**KISHAN REDDY ON 100 DAYS MODI GOVT**

దేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతంగా తీర్చిదిద్దేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడోసారి ప్రభుత్వ పగ్గాలు చేపట్టాక అనేక చర్యలు చేపట్టినట్లు కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి G కిషన్ రెడ్డి చెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం 3వ సారి అధికారం చేపట్టి వంద రోజుల పాలన పూర్తయిన సందర్భంగా మంత్రి హైదరాబాద్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, వ్యవసాయం, మౌలిక వసతులు లాంటి రంగాల్లో 15 లక్షల కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేసినట్లు చెప్పారు. ప్రధానమంత్రి సమ్మాన్ నిధి కింద 20 వేల కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు తెలిపారు . వాతావరణ మార్పులు తట్టుకునేలా డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ ను ఏర్పాటు చే శామని, 5 సమగ్ర ఆక్వా పార్కులను , ఉత్పాదక హబ్ గా దేశాన్ని తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని జహీరాబాద్ సహా 12 పారిశ్రామిక స్మార్ట్ సిటీ లను 28 వేలకోట్ల రూపాయిలతో మంజూరు చేసినట్లు వివరించారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ , పార్లమెంటు సభ్యులు , ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

------ MSL

**GANESH NIMAJJANAM**

హైదరాబాద్ గణేష్ నిమజ్జనాలతో కోలాహలంగా మారింది. ఖైరతాబాద్ గణేశ్ విగ్రహం నిమజ్జనం కోసం ఈరోజు ఉదయం శోభాయాత్రను ప్రారంభించింది. మరి కొద్దిసేపట్లో గణేష్ నిమజ్జమం పూర్తి అవుతుంది. ట్యాంక్ బండ్ పై నిమజ్జనాలతో కోలాహలంగా ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు ఉదయం ట్యాంక్ బండ్ వద్దకు వచ్చి గణేష్ నిమజ్జనాలను పరిశీలించారు. గణేష్ నిమజ్జనాలకు హైదరాబాద్‌లో 25 వేల మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. హుస్సేన్సాగర్ చుట్టూ 3 వేల మందితో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఓ

వైపు  గణేష్ నిమజ్జనం మరోవైపు సెప్టెంబర్  17 తెలంగాణ ప్రజాపాల దినోత్సవం  కావడంతో పోలీసులు పెద్ద ఎత్తున  భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.   గణేష్ విగ్రహాల నిమజ్జనం నేపథ్యంలో హైదరాబాద్లో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. గణేశ్ నిమజ్జనం శోభాయాత్రలు సాగే దారుల్లో సాధారణ వాహనదారులకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయి. ఇవాళ ఉదయం  6 గంటల నుంచి బుధవారం రాత్రి   10 గంటల వరకూ ట్రాఫిక్ పోలీసులు అంక్షలను విధించారు.

PTC, HYD